హైస్కూల్‌ను డీఈఓ తనిఖీ

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని ఆనందపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి చంద్రకళ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా తరగతి గదులు పరిశీలించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా నూతన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వ నిధులు జిల్లాలో 5 పాఠశాలలకు, అలాగే ఆనందపురం మండలంలో హైస్కూల్‌కు నిధులు కేటాయించిందని, ఆటలు, ల్యాబ్, క్రీడా మైదానం అభివృద్ధి చేయాలని తెలిపారు. అనంతరం పరిసరాలను సందర్శించారు. కార్యక్రమంలో ఎంఈఓ గంగరాజు, హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు రామకృష్ణ పట్నాయక్, పిటి ప్రసాద్ పాల్గొన్నారు.

నేడు 'స్థాయీ' ఎన్నికలు..!

ఏర్పాట్లు పూర్తి
క్యాంప్ రాజకీయాల్లో టీడీపీ, వైసీపీ నేతలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: మహా విశాఖ నగరపాలక సంస్థ స్థాయీ సంఘం ఎన్నికలు బుధవారం జరగనున్నాయి. ఈ ఎన్నికలు టీడీపీ, వైసీపీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి. ఎవరికి వారు పైచేయి సాధించడానికి వ్యూహాలు పన్నుతున్నారు. బుధవారం ఉదయం 10. గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు జీవీఎంసీ ప్రధాన కార్యాలయంలో ఓటింగ్ జరగనుంది. 10 మంది టీడీపీ అభ్యర్థులు గెలిచేలా టీడీపీ ఫ్లోర్ లీడర్, నగర శాసనసభ్యులు, ముఖ్య నేతలు రంగంలోకి దిగారు. అటు వైసీపీ నేత సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో ఫ్లోర్ లీడర్ ముఖ్య నేతలంతా క్యాంప్ రాజకీయాలు చేపట్టారు. ఇటీవల వైసీపీకి చెందిన ఏడుగురు కార్పొరేటర్లు టీడీపీకు, మరో ఐదుగురు జనసేన గెలుపుపై విశ్వాసంతో టీడీపీ అభ్యర్థులు ఉన్నారు. మరో వైపు పార్టీని వీడి టీడీపీ, జనసేనకు వెళ్లిన కార్పొరేటర్లతో వైసీపీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇటీవల తాడేపల్లిలో వైసీపీ అధినేత జగన్ కూడా వైసీపీ కార్పొరేటర్లతో భేటీ అయ్యారు. అయితే ఈ ఎన్నికల్లో టీడీపీ వారే పదిమంది స్థాయి సంఘం సభ్యులుగా పోటీ చేస్తున్నారు. కూటమి పక్షాలైన జనసేనకు, బీజేపీకి అవకాశం

కల్పించకపోవడంతో ఆయా పార్టీల కార్పొరేటర్లు అసంతృప్తితో ఉన్నట్లు తెలిసింది. వారిలో కూడా కొంతమంది క్రాస్ ఓటింగ్‌కు పాల్పడే అవకాశం ఉందని టీడీపీలో ఆందోళన మొదలైనట్లు సమాచారం.

జీవీఎంసీ పాలకవర్గంలో టీడీపీకి 29 మంది కార్పొరేటర్లు ఉండగా, కోడిగుడ్ల పూర్ణిమ వైసీపీకి మద్దతిస్తుండటంతో ఆ బలం 28కు చేరింది. తాజాగా 12 మంది వైకాపా కార్పొరేటర్లు కూటమిలో చేరారు. జనసేనకు ముగ్గురు కార్పొరేటర్లు ఉండగా, ఎన్నికల ముందు ముగ్గురు స్వతంత్ర, ఒక వైసీపీ కార్పొరేటర్ ఆ పార్టీకి మద్దతిచ్చారు. సీపీఐ, భాజపాలకు ఒక్కో కార్పొరేటర్ ఉండడంతో కూటమి బలం 49కు చేరింది. వైసీపీకి 50 మంది కార్పొరేటర్లు ఉండగా 13 మంది బయటకు వచ్చేశారు. ఒక స్వతంత్ర అభ్యర్థి మద్దతిస్తున్నారు. దీంతో ఆ పార్టీ బలం 47కు చేరింది.

మరో ఐదు నుంచి ఏడుగురు వైసీపీ కార్పొరేటర్లు టీడీపీ అభ్యర్థులకు ఓట్లు వేసేలా కూటమి నాయకులు వ్యూహాలు చేసినట్లు తెలిసింది. మంగళవారం వైసీపీ ఉత్తరాంధ్ర జిల్లాల సమన్వయకర్త, ఎంపీ వైవి సుబ్బారెడ్డి మంగళవారం హెూటల్లో కార్పొరేటర్లతో ముఖ్య నేతలతో సమావేశమయ్యారు. జీవీఎంసీ పాలకవర్గం ఏర్పాటైన నాటి నుంచి మూడు సార్లు స్థాయీ సంఘం ఎన్నికలు జరిగాయి. ఒక్కసారి కూడా టీడీపీ కార్పొరేటర్‌కు అవకాశం రాలేదు. ఇప్పుడు కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో ఎలాగైనా స్థాయీ సంఘాన్ని చేజిక్కించుకోవాలని టీడీపీ చూస్తోంది. వైసీపీలో ఉండలేక 12 మంది కార్పొరేటర్లు టీడీపీ, జనసేనలో చేరారు. ఇంకా మరికొందరు అసంతృప్తులు ఇటువైపు చూస్తుండడంతో, ఈ అంశాన్ని స్థాయీ ఎన్నికల్లో గెలుపు కోసం వినియోగించుకోవాలని టీడీపీ వ్యూహం రచించింది. జీవీఎంసీ పాలకవర్గంలో సీపీఎం, సీపీఐలకు చెరో ఒక కార్పొరేటరు ఉన్నారు. వారిలో సీపీఐ కార్పొరేటర్ ఏజే స్టాలిన్ టీడీపీ అభ్యర్థికి ఓటు వేయాలని పార్టీ అధిష్ఠానం ఆదేశించింది. సీపీఎం కార్పొరేటర్ బి.గంగారావు ఈ స్థాయి సంఘం ఓటింగుకు దూరంగా ఉండాలని నిర్ణయించినట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

షార్ట్ సర్క్యూట్‌తో దగ్ధమైన ఇల్లు

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి మండలం మజ్జివలస గ్రామ పంచాయితీకి చెందిన బోనిల త్రినాథ్‌రావు, రాజేశ్వరి దంపతులు పూరి గుడిసెలో నివాసం ఉంటున్నారు. మంగళవారం మధ్యాహ్నం 12 గంటల ప్రాంతంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు మొత్తం దగ్ధం అయింది. స్థానిక యువకులు పొట్నూరు గోపి, పోతల యశోద, కృష్ణ, బి.నాని, సతీష్, ప్రతాప్, అనిల్, రవికుమార్‌లు వెంటనే స్పందించి సహాయపడటం వలన ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు. కానీ వారి వస్తువులన్నీ అగ్నికి ఆహుతి అయ్యాయి.

ఏయూ మాజీ వీసీ ప్రసాదరెడ్డిపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - విశాఖపట్నం: ఏయూ మాజీ వీసీ ఆచార్య ప్రసాద్ రెడ్డి హయాంలో యూనివర్సిటీలో పలు అక్రమాలు జరిగాయని వాటిపై విచారణ చేసి ఆయనపై తగు చర్యలు తీసుకోవాలని ఆంధ్ర యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ కోరింది. ఈ మేరకు ఆ కమిటీ ప్రతినిధులు టీడీపీ రాష్ట్ర అధ్యక్షులు పల్ల శ్రీనివాస్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు. ప్రసాద్ రెడ్డి నిర్ణయాలతో విద్యార్థులకు, పరిశోధకులకు, ఉద్యోగులకు, అధ్యాపకులకు అన్యాయం జరిగిందని, జరిగిన నష్టం మొత్తం ప్రసాదరెడ్డి ఆస్తుల నుండి రికవరీ చేయాలని కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన పల్లా శ్రీనివాస్ తగు హామీ ఇచ్చినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రా యూనివర్సిటీ పరిరక్షణ కమిటీ కార్యదర్శి డా. పొన్నాడ శ్రీనివాస్, అధ్యక్షులు సురేష్ మీనన్, భాను, దాసు తదితరులు పాల్గొన్నారు.

నాలా భూములను తనిఖీ చేసిన ఆర్డీవో హుస్సేన్

విశాలాంధ్ర - ఆనందపురం: మండలంలోని ముకుందపురం గ్రామంలో ఆర్డీఓ హుస్సేన్ మంగళవారం నాలా భూములలో ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. సాగు భూమిని వ్యవసాయ ఇతర పనులకు వినియోగించే విధంగా ఫిర్యాదు మేరకు పరిశీలన చేసినట్లు తహశీల్దారు శ్యామ్ ప్రసాద్ తెలిపారు. ముకుందపురం గ్రామానికి చెందిన ఒక వ్యక్తి నాలా భూ సమస్యను జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయడంతో పరిశీలన తనిఖీలు నిర్వహిం చారని తహశీల్దార్ తెలిపారు. ఆర్డీవోతో పాటు స్థానిక తహశీల్దారు, ఆర్ఐ మణికంఠ సర్వేయర్ రాజేష్, వీఆర్వో విజయ్, సచివాలయం సర్వేయరు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర - విశాఖ: విద్యార్థులకు మెరుగైన వసతి, పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉల్లం నాగరాజు విమర్శించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపు మేరకు విశాఖ జిల్లా సమితి ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జీవీఎంసీ గాంధీ విగ్రహం వద్ద విద్యార్థులు కూరగాయలతో వినూత్న రీతిలో ఆందోళన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలు పెంచి పెండింగ్‌లో ఉన్న కాస్మొటిక్స్, మెస్ ఛార్జీలను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే శాశ్వత భవనాలు కేటాయించాలన్నారు. పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెంబర్ 77 రద్దు చేసి ఫీజు రియంబర్స్ మెంట్ వచ్చే విధంగా చూడాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేసి విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని, లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని తెలిపారు. అనంతరం విశాఖ జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంద్ర ప్రసాద్ ని ఏఐఎస్ఎఫ్ ప్రతినిధులు కలిసి వినతిపత్రం అందజేశారు. కలెక్టర్ సానుకూలంగా స్పందించి మెనూ సక్రమంగా అమలు చేయని వార్డెన్స్, తనిఖీలు చేయని అధికారులపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎన్.శ్రీను, జిల్లా సమితి సభ్యులు శేఖర్, గ్రేస్, ప్రకాష్, కిరణ్, మధు, యేసయ్య, నూతన్ ప్రసాద్, విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పల్లాకు ఎస్టీయూ నేతల అభినందన

విశాలాంధ్ర - గాజువాక: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టీడీపీ కూటమి ప్రభుత్వం చేసిన కృషిని అభినందిస్తూ గాజువాక ఎమ్మెల్యే, రాష్ట్ర టీడీపీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావుని ఎస్టీయూ నేతలు కలిసి అభినందనలు తెలిపారు. 1వ తేదీకల్లా ఉద్యోగస్తుల ఖాతాలలో జీతాలు జమ కావడం, 117 జీవోని వెంటనే రద్దు చేసే దిశగా ఆలోచన చేయాలని కోరినట్టు ఆ యూనియన్ నేత ఈ.పైడిరాజు ఒక ప్రకటనలో తెలిపారు.

ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లు

కలెక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్: జిల్లాలో ఈ నెల 23 నుంచి సెప్టెంబర్ 5వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీకి పక్కా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలక్టర్ ఎం.ఎన్.హరేంధిర ప్రసాద్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీకి సంబంధించి ఆర్మీ, జిల్లా అధికారులతో సమన్వయ సమావేశాన్ని మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక అక్కయ్య పాలెం వద్ద గల పోర్ట్ ట్రస్ట్ డైమండ్ జూబ్లీ స్టేడియంలో ఆగష్టు 23 నుంచి వచ్చే నెల 5వ తేది వరకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ జరగనుందని తెలిపారు. ఇందులో రాష్ట్రంలోని 13 జిల్లాలకు చెందిన 8వేల మంది యువత పాల్గొననున్నారని, ర్యాలీ సాఫీగా జరిగేందుకు జిల్లా అధికారులు బాధ్యతగా వ్యవహ రించాలని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమం ఏర్పాట్లు పర్యవేక్షణ, సమన్వయం కోసం సెట్విస్ సీఈఓ డి.కీర్తి, డీఎస్డీఓ జూన్ గ్యాలియేట్ నోడల్ అధికారులుగా నియమించినట్లు చెప్పారు.ర్యాలీ జరిగే సమయంలో స్టేడియం వద్ద తాగునీరు, పారిశుద్ధ్యం, లైటింగ్, మొబైల్ టాయిలెట్స్, డస్ట్ బిన్స్ వంటి ఏర్పాట్లు చేయాలని జీవిఎంసి కమిషనర్ ను కోరారు. ఆర్మీ అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేందుకు ఒక సీనియర్ అధికారిని నియమించాలని ఆదేశించారు. అలాగే అభ్యర్థులు వేచి ఉండేందుకు 3 హాళ్ళు, రిజిస్ట్రేషన్, వైద్య పరీక్షలు నిర్వహించుకునేందుకు వీలుగా ఆరు హాళ్లను, అవసరమైన ఫర్నిచర్, పెడస్టల్ ఫ్యాన్స్, జీసెబీ, సీసీ టీవిలను కూడా జీవిఎంసి కమిషనర్ ఏర్పాటుచేయాలని పేర్కొన్నారు. ఆర్మీ అధికారులు, జిల్లా యంత్రాంగంతో సమన్వయం చేసుకునేలా ఒక సీనియర్ అధికారిని నియమించాలని, వేదిక వద్ద పటిష్ట బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు వంటి చర్యలు చేపట్టాలని డీసీపిని కలెక్టర్ ఆదేశించారు. అభ్యర్థుల రెసిడెన్సీ, నేటివిటి సర్టిఫికేట్లను పరిశీలించేందుకు ఉప తహసీల్దార్లు, సీనియర్ అసిస్టెంట్లు, రెవిన్యూ ఇన్ స్పెక్టర్లను నియమించాలని విశాఖ, భీమిలి ఆర్డిఓలను ఆదేశించారు.వేదిక

వద్ద బారికేడింగ్, ట్రాక్, ఎంక్లోజర్స్, ర్యాలీకి అవసరమైన స్టాండులను ఏర్పాటు చేయాలని ఆర్ అండ్ బి ఎస్ఈని కలెక్టర్ ఆదేశించారు. వైద్య బృందాలను, రెండు అంబులెన్సులను, అవసరమైన వైద్యులు, సిబ్బంది,మందులతో పాటు దగ్గరలో ఆసుపత్రి ఉండేలా ఏర్పాట్లు చేయాలని డిఎంహెచ్ఓకు తెలిపారు. ర్యాలీకు సంబంధించి విస్తృత ప్రచారం చేపట్టాలని, పీఏ సిస్టమ్ వద్ద సిబ్బందిని ఉంచాలని సమాచారం శాఖ డీడీని కలెక్టర్ ఆదేశించారు. అనౌన్స్ మెంట్ వద్ద హిందీ, ఇంగ్లీష్, తెలుగు బాషా పరిజ్ఞానం కలిగిన 4గురు ఉపాధ్యాయులను నియమించాలని డీఈఓ ను కోరారు. ఆర్మీ అధికారుల సమన్వయంతో రన్నింగ్ ట్రాక్ మార్కింగ్ కొరకు అవసరమైన కోచ్ లని ఏర్పాటుచేయాలని డీఎస్డిఓ ను ఆదేశించారు. వేదిక వద్ద అగ్నిమాపక యంత్రాలను, సిబ్బందిని ఏర్పాటుచేయాలని డీఎఫ్ఓకు తెలిపారు. ర్యాలీ సమయంలో ఆర్మీ అధికారులు,బృందాలు తిరిగేందుకు వీలుగా అవసరమైన వాహనాలను ఏర్పాటుచేయాలని డీటిసిని ఆదేశించారు. ఆర్మీ పర్సనల్స్ ఉండేందుకు వీలుగా వసతి ఏర్పాటు చేయాలని డీవైఓను, వేదిక వద్ద ఎటువంటి విద్యుత్ అంతరాయం లేకుండా చూడాలని, రెండు జనరేటర్లను సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ ఈపిడిసిఎల్ ఎస్ఈని ఆదేశించారు. హైస్పీడ్ ఇంటర్నెట్, ప్రింటర్లు, ల్యాప్‌టాపులు, కంప్యూటర్లు ఇతరత్రా ఏర్పాట్లుచేయాలని డీఐఓకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్మీ రిక్రూట్ మెంట్ అధికారి మేజర్ శశాంక్, జీవీఎంసీ కమిషనర్ పి.సంపత్ కుమార్, డీసీపీ వి.అజిత, డీఆర్వో కె.మోహన్ కుమార్, ఆర్డీవో హుస్సేన్ సాహెబ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే చొరవతో సమస్య పరిష్కారం

విశాలాంధ్ర - మల్కాపురం: పారిశ్రామిక ప్రాంతం పరిధి 61వ వార్డు మల్కాపురంలో గాంధీజీ వీధి, రజక వీధి దగ్గర మంచినీటి బోరు నుంచి మురుకు కాలువ నీరు కలవడంతో ఆ బోర్‌ని పూర్తిగా మూయించి వేసి పైలెట్ వాటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నారు.

ఎమ్మెల్యే గణబాబు వార్డు సందర్శనకు వచ్చినప్పుడు స్థానికులు ఈ సమస్యను వివరించడంతో ఆయన చొరవతో సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టారు.

క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రై. లిమిటెడ్ (క్లిక్స్)

నమోదిత కార్యాలయం: అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, 5వ అంతస్తు, గోవింద్ లాల్ సిక్కా మార్గ్, రాజేంద్ర ప్లేస్, న్యూఢిల్లీ-110008

స్వాధీనత ప్రకటన (అనుబంధం-4) నిబంధన 8(1)

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 యొక్క సెక్షన్ 13(2) కింద కంపెనీల చట్టం 1956 కింద బ్యాంకింగ్ యేతర ఫైనాన్షియల్ కంపెనీగా రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాతో సక్రమంగా నమోదు చేయబడిన, అగర్వాల్ కార్పొరేట్ టవర్, ప్లాట్ నెం. 23, 5వ అంతస్తు, గోవింద్ లాల్ సిక్కా మార్గ్, రాజేంద్ర ప్లేస్, న్యూఢిల్లీ- 110008 నందు నమోదిత కార్యాలయం కలిగియున్న క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ ("క్లిక్స్") యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (54 ఆఫ్ 2002) (ఇకపై "సర్ఫేసీ చట్టం, 2002"గా పరుస్తుకోబడును) నిబంధన3 కింద చదువుకునే చట్టంలోని సెక్షన్ 13(2) కింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో ప్రస్తావించబడిన బకాయి మొత్తం ఈ నోటీసు అందిన తేదీ నుండి 60 రోజుల్లోగా తిరిగి చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేస్తూ ఈ కింది రుణగ్రహీతలు, సహ రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసు జారీ చేయ బడినది. రుణగ్రహీత/హామీదారు(లు) బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున పైన పేర్కొన్న నిబంధనలు, నిబంధన 8 తో చదివే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించి ఈ కింద వివరించబడిన ఆస్తిని ఈ కింద పేర్కొన్న తేదీన దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనది. ఈ ఆస్తితో ఎటువంటి లావాదేవీలు నెరపరాదని,ఈ ఆస్తితో ఏ ఒప్పందాలైనా మొత్తం బకాయిలు, దానిపై వడ్డీ మరియు ఇతర చార్జీలకు గాను "క్లిక్స్" చార్జికి లోబడి ఉండునని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమైనది. హామీగాపెట్టిన ఆస్తులను విడిపించుకునేందుకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13 యొక్క సబ్-సెక్షన్ (8) యొక్క నిబంధనలను గమనించవలసిందిగా రుణగ్రహీతలను కోరడమైనది.

రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు & చిరునామా: 1. అయాన్ హెల్త్ కేర్ ప్రైవేట్ లిమిటెడ్., క్లియర్ వ్యూ డయాగ్నోస్టిక్స్ డి.నం. 10-133/4, గ్రీన్ యాపిల్ హెూటల్ పక్కన, 60అడుల రోడ్, పాత గాజువాక, విశాఖపట్నం-530026 **మరియు** డి.నం.-26-4-9/1, పోల్ నెం-158/4, 100 అడుల రోడ్డు, చినగంట్యాడ, గాజువాక, విశాఖపట్నం విశాఖపట్నం ఏపి-530026 నందు కూడా. 2. డా. శేఖర్ దాలిబోయిన 3. డా.మజ్జి వంశీధర్ రెడ్డి, ఇద్దరి నివాసం- డోర్ నెం. 27-3-214, ఎంప్లాయీస్ కాలనీ 2వ లేన్, శ్రీనగర్, గాజువాక విశాఖపట్నం విశాఖపట్నం, ఏపి-530026 **మరియు** డి.నం. 10-133/4, గ్రీన్ ఆపిల్ హెూటల్ పక్కన, 60అడుల రోడ్డు, పాత గాజువాక, విశాఖపట్నం 530026 వద్ద కూడా.

డిమాండ్ నోటీసు తేదీ: 24-ఏప్రిల్-2024, **స్వాధీనత తేదీ:** 01.08.2024

డిమాండ్ నోటీసు ప్రకారం బకాయి మొత్తం: 23-ఏప్రిల్-2024 నాటికి రూ.2,03,18,443.04/- (రెండు కోట్ల మూడు లక్షల పద్దెనిమిది వేల నాలుగువందల నలభై మూడు రూపాయల నాలుగు పైసలు మాత్రమే)

తనఖా ఆస్తులు :	సామగ్రి	తయారీదారు	డీలర్	యూనిట్
	డెంటల్ ఓపీజీ సిస్టమ్	ఎండిఎస్ కో వాటెక్	అస్కులాప్ మెడికల్స్	1
	ఫుల్లీఆటోమేటిక్ సెల్ కౌంటర్	డైనాకౌంట్	అస్కుల్యాప్ మెడికల్స్	1
	కోఅగ్యులేషన్ అనలైజర్	సెరాక్లాట్	అస్కులాప్ మెడికల్స్	1
	అల్ట్రాసౌండ్	ఈడీఏఎస్	అస్కుల్యాప్ మెడికల్స్	1
	హిటాచీ 0.4టి ఎంఆర్ఐ	హిటాచీ	ఫాంటమ్ హెల్త్‌కేర్	1
	ఇమ్యునోఅస్సే ఎనలైజర్	మల్టిమి 800	అస్కులాప్ మెడికల్స్	1
	సెమీ ఆటో ఎనలైజర్	సిపిసి డయాగ్నోస్టిక్‌ప్రై.లి.	అస్కులాప్ మెడికల్స్	1

తేదీ: ప్రదేశం: విశాఖపట్నం, 01-08-2024 సం/-అధీకృత అధికారి, క్లిక్స్ క్యాపిటల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్

శ్రీరామా చారిటబుల్ ట్రస్టు వితరణ

ప్రధానోపాధ్యాయులు, సిబ్బంది గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర - పెందుర్తి: ఉత్తరాంధ్ర జిల్లాల్లో విద్యారంగ సేవలందిస్తున్న ప్రముఖ సేవా సంస్థ శ్రీ రామా చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మంగళవారం విజయనగరం జిల్లా ఎల్.కోట మండలం పరిధిలోని రెల్లి గౌరంపేట, కొట్యాడ గ్రామాల్లోని పాఠశాల విద్యార్థులకు పుస్తకాలను పంపిణీ చేసింది. ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ డాక్టర్ తెన్నేటి సుబ్బారావు ఆధ్వర్యంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు వేదుల సోమేశ్వరరావు అందించిన 30 వేల రూపాయలతో కొనుగోలు చేసిన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, కాపీ పుస్తకాలను రెల్లి గౌరమ్మపేట ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థులకు పంపిణీ చేశారు. అలాగే కొట్యాడ హైస్కూల్ విద్యార్థులకు అవసరమైన నోట్ బుక్స్ కాపీ పుస్తకాలు ఇతర స్టేషనరీ సామాన్లు అందించారు. అలాగే స్థానిక వసతి గృహంలో విద్యార్థులకు అవసరమైన కంచాలు, గ్లాసులు ఇతర సామాగ్రిని అందించారు. కార్యక్రమంలో ట్రస్ట్ కార్యదర్శి వేదుల మధురవాణి, స్థానిక పాఠశాల అధ్యాపకులు,

సమాజ హితానికి అంతరిక్ష ప్రయోగాలు

గీతంలో ఐఐఎస్ఎస్‌టి ఛాన్సలర్ డాక్టర్ సురేష్

విశాలాంధ్ర - మధురవాడ: గడచిన ఆరు దశాబ్దాలలో భారతదేశ అంతరిక్షా పరిజ్ఞానం గణనీయంగా వృద్ధి చెందిందని, ఖర్చు చేసిన ప్రతి పైసాకు మూడింతలుగా ప్రయోజనం అదించిందని ప్రఖ్యాత అంతరిక్ష శాస్త్రవేత్త, పద్మభూషణ్, పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఇండియన్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ స్పేస్ సైన్స్ అండ్ టెక్నాలజీ (ఐఐఎస్-ఎస్‌టి) ఛాన్సలర్ డాక్టర్ బి.ఎన్.సురేష్ పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మెకానికల్ ఇంజనీరింగ్ విభాగం, కండిషన్ మానిటరింగ్ సొసైటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన "సామాన్యుడి ప్రయోజనాల కోసం అంతరిక్ష పరిజ్ఞానం" అనే అంశంపై ప్రసంగించారు. ఒకప్పుడు అంతరిక్ష ప్రయోగాలకు ఇంతర దేశాలపై ఆధారపడిన భారతదేశం నేడు 34 దేశాలకు చెందిన 432 ఉపగ్రహాలను భారత అంతరిక్ష ప్రయోగ కేంద్రం నుంచి ఆయా దేశ అవసరాలకు అంతరిక్షంలోకి ప్రయోగించే స్థాయికి చేరుకుందన్నారు. ఆసియా పసిఫిక్ ప్రాంతంలో అత్యధి,కంగా 56 ఆపరేషనల్ శాటిలైట్స్ భారత అంతరిక్ష ప్రయోగశాల నుంచి ప్రయోగించడం విశేష మన్నారు. మరికొద్ది నెలలలో జరగనున్న గగనయాన్ ప్రయోగం సహితం విజయవంతమవుతున్న నమ్మకాన్ని వ్యక్తం చేశారు. అంతరిక్ష ప్రయోగాల ద్వారా వ్యవసాయరంగం, మత్స్యసంపద సమాచారం, అడవులవృద్ధి, రవాణ రంగం, గ్రామీణ, పట్టణ ప్రణాళిక, టెలీమెడిసిన్ తదితర రంగాలలో లక్షల కోట్ల రూపాయల ప్రయోజనం లభిస్తోందన్నారు. ఉపగ్రహ ప్రయోగాల ద్వారా బ్యాంకింగ్, షేర్‌మార్కెట్ వంటి ఆర్థిక సంస్థలు సమర్ధంగా పనిచేయగలుగుతున్నాయని పేర్కొ న్నారు. అలాగే ఉపగ్రహాలు అందించే వాతావరణ సమాచారం వల్ల తుఫానులు, వరదల ముప్పును ముందే పసిగట్టి ప్రజలను అప్రమత్తం చేయగలుగుతున్నామని తెలిపారు. భారత ప్రభుత్వ రక్షణ పరిశోధనా సంస్థ (డిఆర్‌డిఓ) మాజీ డైరక్టర్ జనరల్, కిమ్స్ ఫౌండేషన్ ఛైర్మన్ డాక్టర్ వి.భుజంగరావు, మాట్లాడుతూ ఇండస్ట్రీ-5తరంలో డిజిటల్ టెక్నాలజీలకు ప్రాధాన్యత పెరుగుతోందని ముఖ్యంగా కృత్రిమ మేధ వంటివి ప్రాధాన్యత సందరించు కుంటున్నాయన్నారు. కండిషన్ మానిటరింగ్ పరిజ్ఞానంతో రానున్న సంవత్సరాలలో సరికొత్త వాణిజ్య ప్రయోజనాలు, నమూనాలు సామాన్యులకు అందుబాటులోకి వస్తాయన్నారు. అంతరిక్షరంగంలో కండిషన్ మానిటరింగ్ అవసరాన్ని ఆయన వివరించారు. కార్యక్రమంలో గీతం ఇన్‌చార్జి వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతమ్‌రావు మాట్లాడుతూ భారత అంతరిక్ష పరిజ్ఞానం స్వయం సమృద్ధి సాధించడమే కాక అంతర్జాతీయ సంబంధాలను బలోపేతం చేస్తోందన్నారు. అంతరిక్ష పరిశోధనలు సమాజ హితానికి మరింతగా ఉపయోగపడగలదన్నారు. సిఎమ్ఎస్ఐ అధ్యక్షుడు డాక్టర్ పివిఎస్ గణేష్ కుమార్, గీతం మెకానికల్ విభాగం అధిపతి ప్రొఫెసర్ వి.శ్రీనివాస్, ఎన్ఎస్‌టిఎల్ డైరక్టర్ అబ్రహం వర్గీస్, కార్యక్రమ కోఆర్డినేటర్ ప్రొఫెసర్ ఎమ్ఆర్ఎస్ సత్యనారాయణ, డాక్టర్ కె.వి.ఎస్.శేషేంద్రకుమార్, ఎ.రవీంద్ర తదితరులు పాల్గొన్నారు.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
CC 6824/2022

Between:
M/S. Shriram Transport Finance Company Ltd., Visakhapatnam rep. By its GPA Holder M Srinivas Rao ... Complainant
And:
Karri Chandra Sekhar ...Accused

To
Accused: Karri Chandra Sekhar, S/o. Karri Venkata Ramana, D/No. 22-50, Opp Srikrishna Devarayala Kapu Sankshemam Building, Srinivasa Nagar, Simhachalam, Visakhapatnam - 530028.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above named complainant has filed the above matter against you for the offence punishable under Section 138 of N.I Act. You have not claimed the summons which is sent through court in the above matter and thereby Honourable Court has issued NBW Warrant against you on Dt. **21-08-2023** and you have been continuously absent and there was no representation on your behalf. This proclamation is made as directed vide order dated: **21-08-2023** by Honourable Court. Therefore, you are hereby required to appear before the Honourable Court on 08-08-2024 at 10:30 a.m., failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)

SRI. B BHANU PRASAD BABU,
ADVOCATE, VISAKHAPATNAM.
PH **8919248737**

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
CC 508/2023

Between:
M/S. Shriram Transport Finance Company Ltd., Visakhapatnam rep. By its GPA Holder M Srinivas Rao ... Complainant
And:
Pontapalli Bala Raju ...Accused
To
Accused:
Pontapalli Bala Raju, S/o. Pontapalli Ramu, D/No. 3-15, Mantripalem Village, Peda mushidiwada Post, Paravada Mandal, Visakhapatnam- 531021.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above named complainant has filed the above matter against you for the offence punishable under Section 138 of N.I Act. You have not claimed the summons which is sent through court in the above matter and thereby Honourable Court has issued NBW Warrant against you on Dt. 22-05-2023 and you have been continuously absent and there was no representation on your behalf. This proclamation is made as directed vide order dated: 31-07- 2023 by Honourable Court. Therefore, you are hereby required to appear before the Honourable Court on 13-08-2024 at 10:30 a.m., failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)

SRI. S RAMESH KUMAR,
ADVOCATE, VISAKHAPATNAM.
PH 8919248737.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
CC 512/2023

Between:
M/S. Shriram Transport Finance Company Ltd., Visakhapatnam rep. By its GPA Holder M Srinivas Rao ... Complainant
And:
Gangiredla Mahesh ...Accused

To
Accused: Gangiredla Mahesh, S/o. **Gangiredla Veeranna**, D/No. 10-146/3, 2nd Floor, Samatha nagar, PF Colony, Near Bhoo lokamma Temple, Upstairs of Sri Lakshmi Gayathri Departmental Stores, Chinamushidiwada, Pendurthi, Visakhapatnam- 531173.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

The accused may take Notice that the above complainant filed a complaint under Negotiable Instruments Act against you. The said case stands posted on **14-08-2024** at **10.30** A.M for your appearance. Therefore take Notice and appear before the court in person or through your Advocate in the above named court at 10.30. A.M on 14-08-2024, failing which you will be set Exparte and petition will be allowed against you.
Hence this Notice

(BY ORDER OF THE COURT)

SRI. S RAMESH KUMAR,
ADVOCATE, VISAKHAPATNAM.
PH **8919248737.**

బిడ్డకు తల్లిపాలే శ్రీరామరక్ష

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: పుట్టిన బిడ్డలకు వెంటనే తల్లి పాలు పట్టించడం ద్వారా వ్యాధి నిరోధక శక్తి కల్పించడంతోపాటు పిల్లల ఆరోగ్యానికి శ్రీరామరక్షలా తల్లిపాలు ఎంతో దోహదపడతాయని ఐసిడిఎస్ సూపర్వైజర్ వి.ఇందిరా అన్నారు. మంగళవారం కేజే పేట సెక్టర్ పరిధిలో గల అంగన్వాడి కేంద్రాల టీచర్లు డాబా గార్డెన్స్‌లో ఉన్న గొల్లలపాలెం అంగన్వాడి కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బాలింతలకు తల్లిపాల ప్రాధాన్యత, ఆవశ్యకతను ఇందిరా తెలియజేశారు. పుట్టిన బిడ్డలకు ఆరు నెలల వరకు తల్లిపాలు పట్టించడం చాలా ఆరోగ్యకరమని తెలియజేశారు. తల్లిపాలలో అనేక పోషకాలు ఉంటాయని, బిడ్డ పుట్టిన వెంటనే తల్లికి మొదటిసారిగా వచ్చే పాలని కొలోస్ట్రమ్ అంటారని, ఇది బిడ్డకి చాలా మంచిదన్నారు. ఇందులో ప్రొటీన్ ఎక్కువగా, షుగర్ తక్కువగా ఉంటుందని, బిడ్డకి కావాల్సిన ప్రతీదీ ఈ కొలోస్ట్రమ్ లో ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కొలోస్ట్రమ్ ను ఎలాంటి ఫార్ములా కూడా రీప్లేస్ చేయలేదని, ఇది బిడ్డ జీర్ణ వ్యవస్థను మెరుగుపరిచేందుకు దోహదపడుతుందని అన్నారు. అంతేకాకుండా మొదటి ఆరు నెలలు కేవలం తల్లి పాలు మాత్రమే బిడ్డ తాగినట్లైతే బిడ్డకి అనేక వ్యాధుల నుండి రక్షణ లభిస్తుందని తెలిపారు. చెవి, గొంతు, సైనస్ ఇంఫెక్షన్స్ నుంచి బిడ్డ కొంచెం పెద్దయ్యే వరకూ రక్షణ లభిస్తుందన్నారు. ఈ సమయంలో వివిధ రకాల ఎలర్జీల నుండి డయాబెటీస్ వరకూ తల్లి పాలు బిడ్డకి రక్షణగా నిలుస్తుందని పేర్కొన్నారు. తల్లి పాలలో ఉండే రోగ నిరోధక శక్తి వలన బిడ్డ పుట్టిన మొదటి నెలల్లో బిడ్డకి సోకే వైరస్లు, బ్యాక్టీరియాతో పోరాడే శక్తిని ఇస్తుందని ఆమె బాలింతలకు , గర్భిణీ స్త్రీలకు, అంగన్వాడి కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వివిధ రకాల పోషక ఆహార పదార్థాలను అంగన్వాడీ కార్యకర్తలు తయారుచేసి వాటిని తీసుకోవడం వల్ల మెరుగైన ఆరోగ్యం లభిస్తుందని గర్భిణీలకు బాలింతలకు తెలియజేశారు.

విశాఖలో జరిగిన అక్రమాలపై విచారణ జరిపించాలి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: విశాఖలో జరిగిన భూ అక్రమాలు, పలువురు అధికారుల మీద దాడులు జరిపించిన వైకాపా నేతల మీద ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ,హోం మంత్రి అనిత,డిజిపి ద్వారకాతిరుమల రావు,రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సిసోడియాలకు జనసేన నేత పీతల మూర్తి యాదవ్ లేఖ ద్వారా ఫిర్యాదు చేశారు. ప్రభుత్వ భూ అక్రమాలు, అన్యాక్రాంతాలను తగిన ఆధారాలతో లేఖలో పేర్కొన్నారు. చినగదిలి తహసిల్దార్ రమణయ్య హత్యతో సహా పలువురుపై దాడులలో మాజీ ఎంపీ ఎంవివి సత్యనారాయణ, అతని స్నేహితుడు జీవిల ప్రమేయం మీద విచారణ జరపాలన్నారు. విశాఖలో జరిగిన భూ అక్రమాల మీద ఉన్నత పోలీస్ అధికారి, ఉన్నత రెవిన్యూ అధికారి,ఉన్నత జీవీఎంసీ అధికారుల తో ప్రత్యేక దర్యాప్తు బృందాని (సిట్) నియమించి సమగ్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. 2014లో టిడిపి విచారించిన సిట్ నివేదిక అంశాలు ఆధారం చేసుకుని వైకాపా నేతలు, విజయ్ సాయి రెడ్డి విశాఖలో కాజేసిన భూములు మీద సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు. మాజీ ఎంపీ ఎంవివి కుటుంబ సభ్యుల కిడ్నాప్ వ్యవహారంలో కీలక నిందితుడు హేమంత్ కుమార్ స్వదస్తూరితో రాసిచ్చిన లేఖను ఫిర్యాదుకు జత చేశారు.

మాజీ ముఖ్యమంత్రి ఎన్నిసార్లు కోడి కత్తి కేసును వాడుకుంటారు

విశాలాంధ్ర - విశాఖ సిటీ: 2019లో గెలుపుకోసం కోడికత్తి శ్రీనును వాడుకున్నారు ఓడిపోయాక సెక్యూరిటీ కోసం కూడా మళ్ళీ కోడి కత్తి శ్రీనును వాడుకుంటారా జగన్ మోహన్ రెడ్డి అంటూ విదసం నేత డాక్టర్ బూసి వెంకటరావు ఒక ప్రకటనలో ప్రశ్నించారు. నగరంలో అంబేద్కర్ భవన్‌కి ప్రవేటు పని మీద వచ్చిన వెంకటరావు ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. కోడి కత్తి కేసును అడ్డం పెట్టుకొని కృత్రిమ సానుభూతితో 2019లో 151 సీట్లు గెలిచిన జగన్ నిందితుడి పట్ల కర్కశంగా వ్యవహరిస్తూ ఐదేళ్ల బెయిల్ రాకుండా అడ్డుకొని నేడు మళ్ళీ అదే కేసును స్వార్థానికి వాడుకోవాలని చూడడం తగదన్నారు. చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ న్యాయ వ్యవస్థ ను తప్పుదారి పట్టించే కుట్ర అని వెంకటరావు విమర్శించారు. ముఖ్య మంత్రి కావడానికి, ముఖ్య మంత్రి స్థాయి సెక్యూరిటీ కూడా దళితుడిని వాడుకుంటారా అని ఆక్షేపించారు.

కోడి కత్తి కేసులో నిందితుడు జన పల్లి శ్రీనివాస్ ఎయిర్ పోర్టు ఘటనలో నిజాలు బయటకు చెబుతాడు అనే భయంతో జగన్ మనుషుల నుండే శ్రీనుకి ప్రమాదం పొంచి ఉన్నందున కోడి కత్తి శ్రీనుకే ప్రభుత్వం రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.

బొత్స ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికలకు సిద్ధపడుతున్నారు...?

విశాలాంధ్ర - విశాఖ సిటీ: మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ ఏ ముఖం పెట్టుకొని ఎమ్మెల్సీ ఎన్నికలకు పెద్ద పడుతున్నారని తెలుగు శక్తి అధ్యక్షులు బి.వి రామ్ అన్నారు. గత ఎన్నికల్లో బొత్స కుటుంబం మొత్తాన్ని ప్రజలు ఓడించారని పేర్కొన్నారు. విశాఖలో వైసీపీకి తగిన నాయకులు కరువయ్యారని, అందుకే పక్క జిల్లా నుంచి బొత్స ను దిగుమతి చేసుకున్నారని ఎద్దేవా చేశారు. ఆయన ఎందుకు గెలవాలో, ఏ విధంగా గెలుస్తారో 48 గంటల్లోగా చెప్పాలని సవాల్ చేశారు. ప్రజల నాడి తెలుసుకున్న నిజమైన ప్రజాప్రతినిధులు ఎవరూ బొత్సకు ఓటు వేయరన్నారు. జీవీఎంసీలో వైసిపి కార్పొరేటర్లు అనేకమంది ఆ పార్టీ కి బై బై చెప్పారు. మిగిలిన వారు కూడా వారి బాటలోనే వైసీపీ కి బుద్ధి చెపుతారన్నారు. ఏదో ఒక విధంగా కార్పొరేటర్లు, ఎంపీటీసీలు, జడ్పిటిసిలను ప్రలోభాలకు గురిచేసి ఎమ్మెల్సీ ఎన్నికలలో ఓట్లు పొందాలని భావిస్తున్న బొత్స సత్యనారాయణకు మరోసారి ఘోర పరాభవం తప్పదన్నారు.

ఇద్దరు స్కూల్ విద్యార్థులు అదృశ్యం

విశాలాంధ్ర - తగరపువలస: భీమిలి మండలంలోని తాటితూరు గ్రామానికి చెందిన రాంబోతు షణ్ముఖ, సింగిడి సాత్విక్ సోమవారం సాయంత్రం నుంచి కనిపించకపోవడంపై కుటుంబీకులు ఆందోళన చెందుతున్నారు. స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 7, 8 తరగతులు చదువుతున్న వీరు సైకిల్‌పై తగరపువలస వైపు వెళ్తుండగా చూసినట్లు కొందరు చెబుతున్నారు. గ్రామంలోని యువ కులు, చిన్నారుల కుటుంబీకులు బృందాలుగా విడిపోయి గాలిస్తున్నా ఇప్పటి వరకు ఎటువంటి ఆచూకీ లభించలేదు. పోలీసులకు ఫిర్యాదు చేయగా గాలింపు చర్యలను ముమ్మురం చేశారు. ఆచూకీ లభించకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెందుతున్నారు.

నేరాలు వాటి ప్రభావంపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర - పెందుర్తి: రోడ్డు ప్రమాదాలు డ్రగ్స్ వినియోగం ద్వారా కలుగు దుష్ఫలితాలపై పెందుర్తి పోలీసులు స్థానిక జూనియర్ కాలేజీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్సై అసిరితాత ఆధ్వర్యంలో పోలీసులు జూనియర్ కాలేజ్ ఆవరణలో సదస్సు నిర్వహించి డ్రైవింగ్ లేకుండా వాహనాల నడపడం ద్వారా జరుగుతున్న ప్రమా దాలను వివరించారు. అలాగే డ్రగ్స్ ముఖ్యంగా గంజాయి వినియోగం ద్వారా కలుగుతున్న అనర్థాలను విద్యార్థులకు వివరించారు. పోలీస్ కేసుల్లో చిక్కుకుంటే భవిష్యత్తు అగమ్య గోచరంగా మారుతుందని ఎస్సై అసిరి తాత విద్యార్థులకు వెల్లడించారు. మరోవైపు పెందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 63 మందిపై కేసులు నమోదు చేసినట్లు ట్రాఫిక్ పోలీసులు తెలియజేశారు. వారిని కోర్టులో హాజరుపరచగా 1.38 లక్షల అపరాధ రుసుము విధించినట్లు ట్రాఫిక్ ఎస్ఐ తెలిపారు.

జనసేనలో పలువురు చేరికలు

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం: నగరానికి చెందిన వైసీపీ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు జనసేన పార్టీలో చేరారు. జనసేన పార్టీ అధినేత, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ వారందరికీ పార్టీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ ఆధ్వర్యంలో పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పవన్

కళ్యాణ్ మాట్లాడుతూ విశాఖపట్నంలో రియల్ ఎస్టేట్ సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని పరిష్కరించుటలో అందరం కలిసి పోరాడుదాం అని తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని పార్టీలో చేరికలు ఉంటాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ తెలిపారు. వైసిపి విశాఖ నగరంలో తుడిచిపెట్టి పోయిందని, నిజాయితీగల , నాలాంటి వారిని ఎన్నో ఇబ్బందులకు గురి చేశారని ఈ సందర్భంగా వంశీ గుర్తు చేశారు. కార్యక్రమంలో 42వ వార్డ్ కార్పొరేటర్ ఆళ్ల లీలావతి శ్రీనివాస్, 59వ కార్పొరేటర్ పుర్రె పూర్ణ సురేష్, 43వ వార్డ్ కార్పొరేటర్ పెద్ది శెట్టి ఉషశ్రీ, 47వ కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి దంపతులు, 77వ వార్డ్ కార్పొరేటర్ బట్టు సూర్య కుమారి, మాజీ కార్పొరేటర్ కోవగాపు సుశీల, మాజీ ఎస్‌కేఎమ్ఎల్ చైర్మన్ జెర్రిపోతుల ప్రసాద్, మాజీ కార్పొరేటర్ బోదులపాట ఉమా మహేష్, సీనియర్ నాయకులు,పెద్దలు మహేశ్వర రెడ్డి, సత్యనారాయణ, డాక్టర్ పావని పార్టీలో చేరారు.

శ్వాసకోస వ్యాధులపై అవగాహన కోసం బ్రీత్‌ఫ్రీ మాన్‌సూన్ యాత్ర ప్రారంభం

విశాలాంధ్ర -విశాఖపట్నం: శ్వాస కోసం వ్యాధులపై అవగాహన కలిగించేందుకు సిప్లా ఆధ్వర్యంలో బ్రీత్ ఫ్రీ పేరుతో మాంసం యాత్రను ప్రారంభించారు. వర్షాకాలం లో శ్వాసకోశ ఆరోగ్యానికి ముఖ్యమైన సవాళ్లను కలిగిస్తుందని పెరిగిన ఆర్ద్రత, తేమ ఊపిరితిత్తుల పరిస్థితులను మరింత తీవ్రతరం చేస్తాయని విశాఖలోని ఫ్లోరిస్ట్ కన్సల్టెంట్ వైద్యులు డాక్టర్ సుధీర్ టేల్ తెలిపారు. సంవత్సరంలో ఈ సమయంలో ముందస్తు జాగ్రత్త చర్యలు చాలా కీలకం అన్నారు. దీన్ని దృష్టిలో ఉంచుకుని ప్రోయాక్టివ్ పేషెంట్ కేర్‌కు నిరంతర నిబద్ధతకు అనుగుణంగా, వ్యక్తులు వారి శ్వాసకోశ ఆరోగ్య స్థితిని అర్థం చేసుకోవడంలో సహాయపడే లక్ష్యంతో, ఆస్తమా మరియు సిఓపిడి (క్రోనిక్ అబ్స్ట్రక్టివ్ పల్మనరీ డిసీజ్) వంటి దీర్ఘకాలిక ఊపిరితిత్తుల వ్యాధులకు సంబంధించిన స్క్రీనింగ్‌లకు యాత్ర అధిక ప్రాప్తిని అందిస్తుందని ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు.

గంభీరం రిజర్వాయర్‌లో పడి విద్యార్థి మృతి

వారం రోజుల వ్యవధిలో ఇద్దరు విద్యార్థులు మృత్యువాత

విశాలాంధ్ర - ఆనందపురం: ఆనందపురం మండలం గంభీరం రిజర్వాయర్లో హితేష్ (18) అనే విద్యార్థి మంగళవారం మృతి చెందాడు. వివరాల్లోకి వెళ్తే, రాజమండ్రి సీతానగర్ కాలనీకి చెందిన నీరుకొండ అభిషేక్ హిమాబ్ దంపతుల కుమారుడు హితేష్ గాయత్రి డిగ్రీ కళాశాలలో బీటెక్ ద్వితీయ సంవత్సరం చదువుతున్నాడు. తన స్నేహితులతో కలిసి బోయపాలెం దగ్గర గల గంభీరం రిజర్వాయర్‌కు సరదాగా ఈత కొడదామని వెళ్లారు. హితేష్ ఒక్కడే రిజర్వాయర్లో దిగాడు, పైకి ఎక్కే క్రమంలో కాలు జారడంతో అక్కడ ఉన్న 15 అడుగుల ఊబిలో పడి చనిపోయాడు. అక్కడే ఉన్న వారి స్నేహితులు చుట్టుపక్కల స్థానిక పోలీసులకు సమాచారం అందజేశారు. ఘటన స్థలానికి ఎస్సై సంతోష్ బృందంతో చేరుకున్నారు. తల్లి హిమాబ్ ఫిర్యాదు మేరకు ఎఫ్ఐఆర్ నమోదు చేసి పోస్టుమార్టం కోసం భీమిలి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ కేసును ఆనందపురం సర్కిల్ ఇన్స్పెక్టర్ తిరుపతిరావు, గంట్యాడ సంతోష్ ఆధ్వర్యంలో ఏఎస్ఐ కేసును దర్యాప్తు చేస్తున్నారు.

వారం రోజులు వ్యవధిలో ఇది రెండోసారి వారం రోజుల్లో ఇద్దరు విద్యార్థులు చనిపోవడం భయాందోళనకు గురిచేస్తుంది. పలుమార్లు విద్యార్థులను పర్యాటకులను హెచ్చరించినప్పటికీ ఎటువంటి మార్పు లేదు. ఇటీవల కాలంలో అనేకసార్లు ప్రమాదాలు జరుగుతున్నాయి. పలుమార్లు హెచ్చరికలు జారీ చేసినప్పటికీ పట్టించుకోవడంలేదని పోలీసులు వాపోతున్నారు. అయితే స్థానిక ప్రజలు అక్కడ ఒక గస్తీ సిబ్బందిని ఏర్పాటు చేస్తే బాగుంటుందని కొంతమేర ప్రమాదాలను అరికట్టొచ్చని విజ్ఞప్తి చేస్తున్నారు.

పీతల తోపుడు బండ్లను తొలగించడం అన్యాయం

– ప్రముఖ న్యాయవాది పలక శ్రీరామమూర్తి

విశాలాంధ్ర - విశాఖ సిటీ: హైకోర్టును తప్పుదోవ పట్టిస్తూ కళాభారతి రోడ్డులోని తోపుడు బండ్లను పీతల మూర్తి యాదవ్ తొలగించడం అన్యాయమని ప్రముఖ న్యాయవాది పలక శ్రీరామ్మూర్తి అన్నారు. మంగళవారం డాబా గార్డెన్స్ ప్రెస్ క్లబ్‌లో కళాభారతి తోపుడు బండ్ల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. గత 30, 40 ఏళ్లుగా చిరు వ్యాపారస్తులు జీవనం సాగిస్తున్నారని, ప్రభుత్వా నికి ఆశీలు కడుతున్నారని తెలిపారు. వారంతా లైసెన్స్ కలిగి ఉన్నారని చెప్పారు. వీరంతా రోడ్డు మార్జిన్ ఆక్రమించారని మూర్తి యాదవ్ హైకోర్టు ను తప్పు దోవ పట్టిస్తూ ఆర్డర్ తెచ్చారన్నారు. ఆ రోడ్డులో మార్జిన్ ఏమీ లేదన్నారు. లేని మార్జిన్ కు 188 కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్లు జీవీఎంసీ పేర్కొందని, ఆ డబ్బులు ఏమయ్యాయని కోర్టులో పిటిషన్ వేస్తున్నట్టు వెల్లడించారు. అటువంటప్పుడు చిరు వ్యాపారస్తుల మీద హై కోర్టులో ఏ విధంగా పిటిషన్ వేశారని ప్రశ్నించారు. నోటీసులు సడెన్‌గా చూపించి దుకాణాలు తొలగిస్తే వారంతా ఎక్కడికి వెళ్లి పోతారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వ అధికారులు, పాలకులు ఈ అన్యాయాన్ని ఎందుకు పట్టించుకోవట్లేదని ఆయన ప్రశ్నించారు. తోపుడు బండ్ల సంఘం ప్రెసిడెంట్ బన్నీ మాట్లాడుతూ తాము తొలగించడం లేదని కార్పొరేటర్ మూర్తి, చిరు వ్యాపారులు అద్దెకున్న ఇంటి యజమానులతో తమను బెదిరిస్తున్నారని వాపోయారు. సంఘం సెక్రటరీ నిషా మాట్లాడుతూ ఉద్యమానికి నాయకత్వం వహించవద్దని, తనకు జాతీయ రహదారి పక్కన దుకాణం పెట్టిస్తానని మూర్తి ప్రలోభానికి గురి చేస్తున్నట్టు తెలిపారు. మూర్తిపై సర్వత్ర వ్యతిరేకత వస్తుండడంతో, విషయాన్ని డైవర్ట్ చేయడానికి మాజీ ఎంపీ ఎంవీవీ, జీవి భూకబ్జాలపై విచారణ చేయాలని ప్రకటన విడుదల చేశారని ఆమె ఎద్దేవా చేశారు. సమావేశంలో సంఘం సభ్యులు వెంకటేశ్వరరావు, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత వస్త్రాలను ప్రోత్సహించేందుకు అమెజాన్‌తో ఆప్కో హ్యాండ్లూమ్స్

విశాలాంధ్ర - విశాఖపట్నం: జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా భారతదేశం యొక్క మహోన్నత చేనేత వారసత్వాన్ని కొనసాగించేందుకు అమెజాన్‌తో కలసి ఆప్కో హ్యాండ్లూమ్స్ భాగస్వామ్యం చేసుకుంది. చేనేత వస్త్రాలను ప్రోత్సహించేందుకు అమెజాన్ స్థానిక కళాకారుల అభ్యున్నతికి అంకితమైన ఆప్కో హ్యాండ్లూమ్స్ వంటి వ్యాపారాలపై దృష్టి సారించింది. ఆంధ్రప్రదేశ్‌లో, చేనేతపై ప్రేమ, సమాజపు సాంస్కృతిక చరిత్రలో లోతుగా పాతుకుపోయిందని ఆ సంస్థ ప్రతినిధి ఈ సందర్భంగా తెలిపారు. ఆప్కో హ్యాండ్లూమ్స్‌గా ప్రసిద్ధి చెందిన ఏ. పి స్టేట్ హ్యాండ్లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీ (ఏపీ ఎస్ హెచ్ డబ్ల్యు సి ఎస్) స్వచ్ఛమైన అంకితభావంతో ఈ స్ఫూర్తిని ప్రతిబింబిస్తుంది. 1976లో స్థాపించబడిన ఆప్కో హ్యాండ్లూమ్స్ అనేక మంది కళాకారులు చేనేత కార్మికుల జీవనోపాధికి మద్దతునిస్తూ, ఆంధ్ర ప్రదేశ్ యొక్క క్షీణిస్తున్న చేనేత సంప్రదాయాన్ని పునరుద్ధరించాలనే లక్ష్యం నుండి పుట్టిందని అన్నారు.

జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా మరో ఆవిష్కరణ

విశాలాంధ్ర- విశాఖపట్నం,: జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియా డ్రైవ్ ఈవోలో మార్గదర్శకత ఎలక్ట్రిక్ వెహికిల్ (ఈవీ) ఆవిష్కరణల సిరీస్ ను విడుదల చేసిందనీ సంస్థ ప్రతినిదులు ఒక ప్రకటనలో తెలిపారు.వివిధ ఆటోమోటివ్ ఈవీ వ్యవస్థల డొమైన్స్ నుండి ప్రముఖ పరిశ్రమ భాగస్వాముల భాగస్వామ్యంలో న్యూఢిల్లీలో, భారత్ మండపంలో కంపెనీ ఈ కార్యక్రమం నిర్వహించిందన్నారు. హబ్ కార్యక్రమంలో, పరిశ్రమలో మొదటి మరియు అతి పెద్ద ఛార్జింగ్ ప్లాట్ ఫాం ఓఈఎం ప్రారంభించబడిందన్నారు. ప్రాజెక్ట్ రివైవ్, ఈవిపీడియా యొక్క కార్లను మించిన ఈవీ బ్యాటరీస్ పునః లక్ష్యంపై దృష్టి కేంద్రీకరించిందన్నారు. ఎంజి-జియో ఇన్నోవేటివ్ కనక్టివిటి ప్లాట్ ఫాం (ఎంజి-జియో ఐసీపి) రాబోయే ఎంజీ వాహనాలలో స్టాండర్డ్ గా నిలుస్తుందన్నారు.జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటార్ ఇండియా పరిశ్రమలో మొదటి ప్రత్యేకమైన ఈవి అవగాహనా ప్లాట్ ఫాం ఈ వీ పీ ఈ డి ఐ ఏ ను విడుదల చేసిందన్నారు.జేఎస్ డబ్ల్యూ ఎంజి మోటార్ ఇండియాలో గౌరవ్ గుప్తా, ఛీఫ్ గ్రోత్ ఆఫీసర్, భారతదేశంలో ఎలక్ట్రిక్ సంచారం యొక్క భవిష్యత్తును పునః నిర్వచించడానికి కంపెనీ వారి కలను తెలియచేస్తూ ఇలా అన్నారు.జేఎస్ డబ్ల్యూ ఎంజీ మోటారు విజయవంతంగా దేశపు మొదటి ఇంటర్నెట్ ఎలక్ట్రిక్ ఎస్ యువి, ఎంజి జడ్ఎస్ ఈవీని మరియు కొత్త పట్టణ సంచార పరిష్కారం, ఎంజి కామెట్ ఈవీని విడుదల చేసిందన్నారు.

సురక్షిత తాగునీరు అందించడమే జల్ జీవన్ మిషన్ లక్ష్యం

విశాలాంధ్ర - తగరపువలస: కలుషిత నీటి వలన ప్రజలు రోగాల బారిన పడకుండా జల్ జీవన్ మిషన్ ద్వారా ప్రతీ ఇంటికి, స్కూళ్లకు, అంగన్వాడీలకు సురక్షతమైన తాగునీరు ఇవ్వటమే ప్రధాన లక్ష్యం అని జిల్లా కోఆర్డినేటర్ ఆనంద్ తెలియజేసారు. భీమిలి మండలం తాళ్లవలస గ్రామములో నీటి నమూనాలు సేకరించి స్థానిక ప్రజలు హైస్కూల్, అంగన్వాడీ యాజమాన్యం సమక్షంలో పరీక్షలు చేసి సురక్షితమైనదని తెలిపారు. డయేరియా అరికట్టడము పైన, కరపత్రాలు పంపిణీ,చేతులు శుభ్రం చేసుకొను 7 దశలపై స్థానిక హై స్కూల్ నందు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ, ఇంజినీరింగ్ అసిస్టెంట్, ఎఎన్ఎమ్, హెల్త్ విజిటర్, హెచ్ ఎమ్,టీచర్స్ పాల్గొన్నారు.

బక్కన్నపాలెం హౌసింగ్ కాలనీల్లో విద్యుత్ సౌకర్యం కల్పించాలి

విశాలాంధ్ర - పియం పాలెం: మధురవాడ వద్ద గల బక్కన్నపాలెం హౌసింగ్ కాలనీల్లో నీరు, విద్యుత్ సౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ సందర్భంగా చేపడుతున్న ధర్నా 4వ రోజుకు చేరుకుంది. కాలనీలో చెత్త, బాగా పెరిగిపోయిన మొక్కలతో దోమలు పాములతో సహవాసం చేయాల్సి

వస్తోందని ఎన్టీఆర్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు పడాల రమణ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్‌కి, జీవీఎంసీ అధికారులు, విద్యుత్తు అధికారులకు కలిసి ప్రజలు మొరపెట్టుకున్నా ఫలితం శూన్యం అని అన్నారు. ప్రజలకు కనీస వసతులు కల్పించాల్సిన బాధ్యత కలిగిన అధికారులపై ఉందని అయినా చోద్యం చూస్తున్నారని అన్నారు. తక్షణమే స్పందించి తాగు నీరు, కరెంట్ మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ, కె.చిన్నా, రవి కుమార్, పరుశరామ్, భోగేష్, సరోజిని, అనురాధ, శ్రీను, తులిసమ్మ, గీతా, కీర్తీ, మరియమ్మ, రాజు, రాము పాల్గొన్నారు.

యువతి అదృశ్యంపై కేసు నమోదు

విశాలాంధ్ర - పెందుర్తి: మండలంలోని వేపగుంట ప్రాంతానికి చెందిన గంగా వైజయంతి (22) అనే యువతి అదృశ్యంపై ఆమె తండ్రి గంగా సింహాచలం ఫిర్యాదు మేరకు సిఐ ఎల్.రామకృష్ణ కేసు నమోదు చేసారని హెడ్ కానిస్టేబుల్ ఎం.ప్రకాశ్ తెలియచేసారు. గత నెల 30న ఉదయం 9.30 గంటలకు ఇంటి నుండి వెళ్లిన వై జయంతి తిరిగి రాలేదని, భంధువులు, స్నేహితుల ఇళ్లల్లో వెతికినా ఫలితం లేకపోవడంతో ఆమె తండ్రి ఫిర్యాదు చేసారని హెచ్ సి తెలిపారు. ఈ మేరకు సిఐ తనకు దర్యాప్తు బాధ్యతలను అప్పగించారని, వైజయంతి ఆచూకీ తెలిసిన వారు పెందుర్తి పోలీసులకు సమాచారం అందించాలని హెచ్ సి ప్రకాశ్ ప్రజలను కోరారు.

తహశీల్దార్ వేణుగోపాల్‌ను కలిసిన కార్పొరేటర్

విశాలాంధ్ర - పెందుర్తి: పెందుర్తి తహశీల్దార్‌గా బాధ్యతలు చేపట్టిన

కోరాడ వేణుగోపాల్‌ను గ్రేటర్ విశాఖ మున్సిపల్ కార్పొరేషన్ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు మంగళవారం ఉదయం మర్యాదపూర్వకంగా కలిసారు. తహశీల్దార్ కార్యాల యంలో ఆయనకు పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. పెందుర్తి మండలంలో చాలాకాలంగా అపరిష్కృతంగా ఉన్న పలు భూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని తహశీల్దార్‌కు కార్పొరేటర్ ముమ్మన విజ్ఞప్తి చేసారు.

11 వరకు అమెజాన్ గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్

విశాలాంధ్ర- విశాఖపట్నం: ఆగస్టు 6 నుండి ఆగస్టు 11, 2024 వరకు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న గ్రేట్ ఫ్రీడమ్ ఫెస్టివల్‌లో అమెజాన్ డాట్ ఇన్ ప్రకటించింది. ఈ సంవత్సరం, స్మార్ట్ ఫోన్‌లు, కన్స్యూమర్ ఎలక్ట్రానిక్స్, కిరాణా, ఫ్యాషన్ మరియు బ్యూటీ ఎసెన్షియల్స్, హోమ్ అండ్ కిచెన్, పెద్ద ఉపకరణాలు, టెలివిజన్‌లు మరియు మరెన్నో వర్గాలలోని అమ్మకందారులు, మహిళా పారిశ్రామికవేత్తలు, స్టార్టప్‌లు, బ్రాండ్‌లు మరియు స్థానిక పరిసర స్టోర్ల ద్వారా వినియోగదారులు మిలియన్ల కొద్దీ ఉత్పత్తులపై ఉత్తేజకరమైన ఆఫర్లను పొందవచ్చు. పోకో, శామ్‌సంగ్, వన్ ప్లస్, హెచ్ పి, బోట్, సోనీ, ఎల్ జి, ఫైర్ టీవి స్టిక్, ప్లే స్టేషన్, హావెల్స్, విప్రో, లెవిస్, లక్మే, క్యాడ్ బరీ, కోల్ గేట్, వంటి టాప్ బ్రాండ్ల నుండి కస్టమర్లు విలువైన ఆఫర్లను పొందవచ్చు.